మొక్కల పెంపకం.. జింకల రక్షణ

- వర్షాకాలంలో ఆదోని రేంజ్ పరిధిలో పచ్చదనం పెంపునకు అధికారుల కృషి
- లక్ష మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు
- రూ.2 కోట్లతో జింకల సంరక్షణ,పునరావాస కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు
- కోటెకల్లు వద్ద 50 హెక్టార్లలో పార్కు ఏర్పాటుకు ప్రణాళికలు
- పెద్దతుంబళం, పందికోన నర్సరీల్లో మొక్కల పెంపకం
- వన్యప్రాణుల కోసం చెక్‌డ్యాంలు, నీటి కుంటలు, సాసర్ పిట్ల నిర్మాణానికి నివేదికలు


బనవాసి నర్సరీలో మొక్కలను పరిశీలిస్తున్న అటవీ శాఖ అధికారులు

ఆదోని సెంట్రల్: ఆదోని అటవీ శాఖ రేంజ్ పరిధిలో ని అటవీ భూముల్లో పచ్చదనం పెంపు కోసం రాను న్న వర్షాకాలంలో లక్ష మొక్కలకు నాటేందకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఆదోని ఫారెస్టు రేంజ్ పరిధిలో 19,850 హెక్టార్లలో అటవీ భూములు ఉన్నాయి. ఆదోని 6,568 హెక్టార్లు, ఆ లూరు 5,498 హెక్టార్లు, పత్తికొండ 6,780 హెక్టార్ల లో ఉన్నాయి. అలాగే.. ఫారెస్టు పరిధిలో వన్య ప్రాణ సంరక్షణల కోసం చెక్‌డ్యాంలు, నీటి కుంటలు, సాసర్ పిట్‌ల ఏర్పాటుకు రూ.38 లక్షలతో ప్రతిపాదనలు పంపారు. జలవనరులు పుష్కలంగా ఉంటే వన్య ప్రాణులు అడవి నుంచి నీటి కోసం బయలు ప్రదేశాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదని, వాటి దాహార్తికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయి. ఇక ఎమ్మిగనూరు మండలం కోటేకల్లు రిజర్వుడు ఫారెస్టు పరిధిలో 50 హెక్టార్లలో అటవీశాఖ అధ్వర్యంలో పార్కును ఏర్పాటు చేసేందుకు రూ.2 కోట్ల అవసరమని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. పిల్లలు,పెద్దలు కుటుంబంతో కలిసి ప్రశాంతంగా గడిపేలా ఏర్పాట్లు చేయాలని అధికారులు ప్రణాళికలు రూపొందించారు.

లక్ష మొక్కలు నాటాలని..

ఆదోని అటవీ రేంజ్ పరిధిలో పచ్చదనం విస్తరించేలా అటవీ భూముల్లో లక్ష మొక్కలు నాటాలని అధికారులు నిర్ణయించారు. దేవనకొండ మండలం కప్పట్రాల వద్ద 20 హెక్టార్లలో 28 వేల మొక్కలు, పత్తికొండ మండలం నేలతలమర్రిలో 20 హెక్టార్లలో 28 వేల మొక్కలు, గుండ్లకొండ సర్కిల్ సమీపంలో యం.కొట్టాల గ్రామ పరిధిలో 20 హెక్టార్లలో 28 వేల మొక్కలు నాటుతారు. నాటిన మొక్కలు ఎక్కడైతే ఎదుగుదల లేవో అక్కడ రీ ప్లాంటేషన్ కింద తిరిగి మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకు ఆదోని మండలం పెద్దతుంబళం, పత్తికొండ మండలం పందికోనలోని నర్సరీల్లో మొక్కలను పెంచుతున్నారు. మిగిలిన మొక్కలను డ్వామా, అటవీ శాఖ పరిధిలోని నర్సరీల నుంచి సేకరించాలని భావిస్తున్నారు. వీటి కోసం రూ.25 లక్షలు అవసరం అవుతాయని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు.

జింకల సంరక్షణ కేంద్రం..

ఆదోని డివిజన్ పరిధిలో జింకల బెడద తీవ్రంగా ఉంది. రైతులు సాగు చేసిన పంటలను జింకలు అదిలోనే ధ్వంసం చేస్తున్నాయి. జింకలు అధికంగా ఉన్న ప్రాంతంలో వీటి సంరక్షణ, పునరావాస కేంద్రం ఏర్పాటుకు రూ.20 కోట్లతో ప్రతిపాదనలు పంపారు. ఆదోని ఫారెస్టు రేంజ్ పరిధిలోని తుంగభద్ర రిజర్వుడు ఫారెస్టులో జింకల సంరక్షణ కేంద్రం ఏర్పాటుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు.

ప్రణాళికలు సిద్ధం చేశాం



అటవీ శాఖ పరిధిలో రానున్న వర్షాకాలంలో మొక్కలు నాటి పచ్చదనం విస్తరించేలా ప్రణాళికలు సిద్ధం చేశాం. వన్యప్రాణాల సంరక్షణకు, జింకల పునరవాస కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం.నిధులు వచ్చిన వెంటనే పనులు చేస్తాం. అలాగే అటవీ భూముల్లో చెట్లను నరకడం, ఎర్రమట్టి అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవు. రైతులు సాగు చేసిన పంటలను జింకల వల్ల నష్టం వాటిల్లితే తమ దృష్టి తెస్తే పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటాం.

–ఎస్.రామచంద్రుడు,ఫారెస్టు రేంజ్ అధికారి

ఆదోని ఆర్టీఓగా నాగేంద్ర


నాగేంద్రకు బొకే అందజేస్తున్న ఎంవీఐ సిసిరాదీప్తి

ఆదోని అర్బన్: ఆదోని ఆర్టీఓగా నాగేంద్ర సోమ వారం బాధ్యతలు చేపట్టారు.ప్రస్తుతం ఆర్టీఓగా ఉన్నశివారెడ్డి గత నెలలో నంద్యాలకు బదిలీ అయ్యారు.దీంతో సోమవారం నాగేంద్ర ఆర్టీవోగా బాధ్యతలు చేపట్టారు. ఆయన గుంటూరులో ఆర్టీవోగా పనిచేస్తూ ఆదోనికి బదిలీపై వచ్చారు. కడపలో ఏఓగా ఉంటూ 2021లో పదోన్నతి పొంది గుంటూరులో ఆర్టీఓగా బదిలీ చేశారు.ఆయన మాట్లాడుతూ పాఠశాలల యాజమాన్యాలు బస్సులను ఎఫ్‌సీ చేయించుకోవాలని సూచించారు.ఆర్టీఓ కార్యాలయానికి స్థలం మంజూరైందని త్వరలో ప్రభుత్వ అనుమితితో పనులు చేపడతాం.ఆర్టీఓకు ఎంవీఐ సిసిరాదీప్తి స్వాగతం పలికారు.

ఆపరేషన్ కోసం కర్నూల్‌కు..

కౌతాళం: మండలంలోని చూడి గ్రామానికి చెందిన 35 మంది కంటి ఆపరేషన్ కోసం కర్నూల్‌లోని అమీలియా ఆసుపత్రికి తరలివెళ్లారు. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సహకారంతో ఇటీవల గ్రామంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆపరేషన్లు అవసరమైన వారిని సోమవారం కర్నూల్‌కు తరలించారు. అక్కడ ఉచితంగా ఆపరేషన్ చేసి, అద్దాలు అందజేస్తారని గ్రామ నాయకులు పెద్దరమేష్, బసవరాజ్‌గౌడ్, వీరభద్రగౌడ్, ఎంపీటీసీ వీరేష్, నాగరాజు, మాబాషా తెలిపారు.

క్లుప్తంగా

ఉరుకుందలో భక్తుల సందడి


పూజలందుకుంటున్న ఈరన్నస్వామి

కౌతాళం: ఉరుకుంద ఈరన్నస్వామి దేవాలయానికి సోమవారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చి స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకం తదితర విశేష పూజల్లో పాల్గొన్నారు. దీంతో క్షేత్రం భక్తులతో సందడి నెలకుంది. అర్చకులు స్వామి వారి మూలవిరాట్‌కు తెల్లవారు జామున సుప్రభాతసేవ, మహామంగళహారతి, పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి ఫలపుష్పాలతో ఆలంకరించారు. మొక్కు చెల్లింపులో భాగంగా కొందరు క్షేత్ర పరిసరాల్లో పిండి వంటలు వండి స్వామి వారికి సమర్పించారు.

చిన్నారుల అప్పగింత


చిన్నారులను తల్లికి అప్పగిస్తున్న వన్‌టౌన్ పోలీసులు

ఆదోని అర్బన్ : పట్టణంలోని ఎల్‌బీ స్ట్రీట్ ప్రధాన రహదారిలో దిక్కుతోచకుండా తిరుగుతున్న ఇద్దరు చిన్నారులను విద్యార్థి సంఘం నాయకుడు సూర్య సోమవారం ఆదోని వన్ టౌన్ పోలీసులకు అప్పగించారు. పోలీసులు విచారణ చేపట్టి ఎల్‌బీ స్ట్రీట్‌లోని వీరభద్ర, నందిని దంపతుల కుమార్తెలు హన్సిక, దీక్షగా గుర్తించి కుటుంబ సభ్యులను పిలిపించి అప్పగించారు. ఎల్‌బీ స్ట్రీట్‌లో దిక్కుతోచకుండా తిరుగుతూ ఉన్న ఆ ఇద్దరు చిన్నారులను విద్యార్థి సంఘం నాయకుడు విచారించగా ఏమీ సమాధానం చెప్పకపోతే వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించినట్లు హెడ్‌కానిస్టేబుల్ మద్దిలేటి తెలిపారు. తల్లి నందినికి చిన్నారులను అప్పగించి జాగ్రత్తలును తెలియజేశారు.

రెజ్లర్ల పోరాటానికి సంఘీభావం తెలుపుదాం

ఆదోని సెంట్రల్: మహిళా రెజ్లర్లపై అక్రమ కేసులు బనాయిస్తూ అరెస్టులకు పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిపై ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థిసంస్థ సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టింది. పట్టణంలోని భీమా సర్కిల్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో పీడీఎస్ఓ రాష్ట్ర నాయకులు కె. తిరుమలేష్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో దేశానికి ఎన్నో బహుమతులు తెచ్చిపెట్టిన రెజ్లర్లపై పోలీసులు దాడి చేయడం సరికాదన్నారు. రెజ్లర్లను లైంగికంగా వేధించిన ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను పదవి నుంచి తొలగించి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయం కోసం పోరాడుతున్న రెజ్లర్లకు ప్రతి ఒక్కరు సంఘీబావం తెలుపుదామని పిలుపునిచ్చారు. నాయకులు తేజ, రామాంజి, రాజ్‌కుమార్, అనంద్, మహేష్, విష్ణు, నాయక్, ప్రదీప్ పాల్గొన్నారు.

డాక్టర్లపై చర్యలు తీసుకోవాలి

ఆదోని రూరల్ : ఆదోని ఏరియా ఆస్పత్రి డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ ఆచారి కోరారు. ఈ మేర కు సోమవారం స్పందన కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ గత నెల 29న ఆస్పరి మండలం హాలిగేరి గ్రామానికి చెందిన తొమ్మిదేళ్ల భరత్ తేలుకాటుతో ఆస్పత్రిలో అడ్మిట్ అయ్యాడని చెప్పారు. అయితే సరైన చికిత్స అందక బాలుడు ఆస్పత్రిలో మృతిచెందాడన్నారు. ఇందులకు డ్యూటీలో ఉన్న వైద్యులే కారణమని కుటుంబ సభ్యులు ఆరోపించారన్నారు. సరైన వైద్యం అందించి ఉంటే బాలుడు బతికేవాడని చెప్పారు. ఆస్పత్రికి వచ్చే రోగుల పట్ల వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, వెంటనే విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, కార్యదర్శి అంజయ్యకుమార్, మోహన్ పాల్గొన్నారు.

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు


మాట్లాడుతున్న తహసీల్దార్ రుద్రగౌడ, ఎంపీడీఓ రాజేంద్ర ప్రసాద్

కోసిగి: సచివాలయ ఉద్యోగస్తులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ రుద్రగౌడ, ఎంపీడీఓ రాజేంద్ర ప్రసాద్ హెచ్చరించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్స్, డిజిటల్ అసిస్టెంట్స్, వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ సమయ పాలన పాటించకుండా ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నారని,ఎవరూ బాధ్యతయుతంగా పనిచేయడం లేదని మండిపడ్డారు. రికార్డు మెయిన్‌టెనెన్స్ చేయడం లేదని, మూమెంట్ రిజిస్టర్‌లో ఏ గ్రామాల్లో ఫీల్డుకు వెళ్లుతున్నారో పేర్కొనకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలు, సర్వేలపై ఎప్పటికప్పుడు స్పందించి పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి కార్యాలయంలో గ్రామ సర్పంచ్‌కు ప్రత్యేక సీటు కేటాయించాలన్నారు.


భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంత

పార్కుల అభివృద్ధికి కృషి

ఆదోని టౌన్ : పట్టణంలో పార్కులను మరింతగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి తెలిపారు. స్థానిక 5, 6 వార్డుల్లో పార్కుల ప్రహరీ నిర్మాణాలకు మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంతతో కలిసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. 5వ వార్డులో రూ.32 లక్షలతో చిన్నపిల్లల పార్కుకు సంబంధించిన ప్రహరీ పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. 6వ వార్డులో రూ.10 లక్షలతో రక్షణగోడ ఏర్పాటుకు భూమిపూజ చేశామని చెప్పారు. ప్రజలు సేద తీరేందుకు, కాలక్షేపం కోసం అన్ని వసతులను ఏర్పాటు చేస్తామన్నారు. కౌన్సిలర్లు రఘునాథ్‌రెడ్డి, అశోక్, వైఎస్సార్‌సీపీ పట్టణ గౌరవాధ్యక్షులు చంద్రకాంత్‌రెడ్డి, నాయకులు సుధాకర్ రెడ్డి, చిన్నఈరన్న, తిమ్మప్ప, కమిషనర్ రఘునాథ్ రెడ్డి, ఎంఈ నాగభూషణ్‌రెడ్డి, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

ఫీజుల దోపిడీని అరికట్టండి

ఆదోని సెంట్రల్: డివిజన్‌లో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు నిబంధనలను విరుద్ధంగా ఫీజులు వసులు చేస్తున్నారని, చర్యలు తీసుకోవాలని డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకుడు మల్లికార్జున, జిల్లా అధ్యక్షుడు రాజు కోరారు. సోమవారం స్పందన కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు వారు మాట్లాడుతూ కొన్ని పాఠశాలలు పరీక్షలు నిర్వహించి ఫీజులు వసులు చేస్తున్నారని పేర్కొన్నారు. డీఎడ్, బీఎడ్ చదివిన వారిని ఉపాధ్యాయులుగా నియమించుకోవాల్సి ఉన్నా.. డిగ్రీ, ఇంటర్ చేసిన వారితో బోధన చేయిస్తున్నారని ఆరోపించారు.

సమస్యలపై అర్జీ అందజేయండి

ఆదోని టౌన్ : సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వారు ప్రతి సోమవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగే స్పందనలో అర్జీ అందజేసి పరిష్కరించుకోవాలని మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అనుపమ తెలిపారు. సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఇంటి పన్ను విధించాలని ముగ్గురు, మున్సిపల్ స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయని, రక్షించాలని మరో ఇద్దరు అర్జీలు అందజేశారు.

మరమ్మతులు చేయండి

ఆదోని రూరల్ : పట్టణంలోని ఎంజీజీ కాలనీలో నున్న మంచినీటి స్టోరేజీ సంపు పైభాగంలో మరమ్మతులు చేపట్టి ప్రజలకు స్వచ్ఛమైన నీటిని సరఫరా చేయాలని సీపీఎం పట్టణ సీనియర్ నాయకుడు ఈరన్న, పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, గోపాల్, తిప్పన్న కోరారు. సోమవారం ఎంజీజీ కాలనీలో సంపును పరిశీలించారు. వారు మాట్లాడుతూ సంపు పై భాగం ఓపెన్‌గా ఉండంతో దుమ్మూ, ధూళి పడుతున్నాయన్నారు. సంబంధిత అధికారులు మరమ్మతులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

పాత హాజరు విధానాన్ని అనుసరించాలి

ఆదోని రూరల్ : మున్సిపల్ ఇంజినీరింగ్ వర్కర్స్, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు పాత నీటి ట్యాంకు వద్దనే అటెండెన్స్ వేయాలని సీఐటీయూ నాయకులు, కార్మికులు కోరారు. ఈ మేరకు సోమవారం మున్సిపల్ ఎంఈకి వినతి పత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈరన్న, అధ్యక్ష కార్యదర్శులు తిప్పన్న, గోపాల్, సహాయ కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ ఏర్పడినప్పటి నుంచి మున్సిపాలిటీ పక్కన ఉన్న పంప్‌హౌస్ వద్ద హాజరు వేసేవారన్నారు. అయితే ఇప్పుడు అందరూ ఎల్‌ఐజీ ట్యాంకు దగ్గరికి రావాలని అధికారులు ఆదేశిస్తున్నారన్నారు. దీని వల్ల అమరావతినగర్, కల్లుబావి, వైఎస్సార్‌నగర్, టీజీఎల్ కాలనీ, ఎస్‌కేడీ కాలనీల కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

ఆదోని టౌన్ : ఆదోని మున్సిపాలిటీ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లకు పెండింగ్‌లో ఉన్న ఐదు నెలల వేతనాలను వెంటనే ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అజయ్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి మునెప్ప, రాజు, సుదర్శన్ డిమాండ్ చేశారు. సోమవారం మున్సిపల్ అధికారులకు వినతి పత్రం అందజేసి వారు మాట్లాడుతూ.. నూతన విద్యావిధానం ద్వారా విలీనం చేసిన తర్వాత పార్ట్ టైం స్వీపర్ల జీతాలు ఇవ్వడంలో కాలయాపన చేస్తున్నారని, దీంతో వారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. మునెప్ప, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కరించండి

కౌతాళం: మండల కేంద్రంలో నెలకొన్న మంచినీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని సీపీఎం సీనియర్ నాయకుడు మల్లయ్య, మండల కన్వీనర్ ఈరన్న కోరారు. ఈ మేరకు సోమవారం పార్టీ నాయకులతో కలిసి స్పందన కార్యక్రమంలో ఎంపీడీఓ విజయ్‌శేఖర్‌రావుకు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో 40సంవత్సరాల క్రితం నిర్మించిన ట్యాంకు అప్పటి జనాభాకు అనుగుణంగా నిర్మించారని ప్రస్తుతం ఆ ట్యాంక్ నీరు సరిపోవడం లేదన్నారు.అదనంగా మరో రెండు ఓహెచ్ఆర్ ట్యాంకులు రోజూ నీటిని సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. సత్యప్ప, ఈరన్న, వీరేష్, వెంకన్న, అళ్లమ్మ, ఈరమ్మ, వలి పాల్గొన్నారు.

స్పందన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

ఆదోని రూరల్ : స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించి అర్జీదారులను సంతృప్తపరిచేలా చూడాలని ఆదోని సబ్‌కలెక్టర్ అభిషేక్‌కుమార్ సూచించారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్పందనలో పాల్గొని డివిజన్‌లోని ఆయా మండలాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో సీనియర్ సహాయకులు రామయ్య, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణుసూర్య, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ సత్యవతి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ చేతన్‌ప్రియ, బీసీ వెల్ఫేర్ లక్ష్మినారాయణ, ఎస్సీ వెల్ఫేర్ సుధాకర్, ఆర్టీసీ డీఎం మహ్మద్‌రఫీ, వ్యవసాయశాఖ ఏడీ గిరీష్‌కుమార్, మున్సిపల్ మేనేజర్ విజయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.


స్పందన కార్యక్రమంలో అర్జీ పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్

సమస్యల్లో కొన్ని..

- పెద్దకడబూరు మండలం కల్లుకుంట గ్రామంలో తనకు సర్వే నంబర్ 99/5లో భూమి ఉందని, ఆన్‌లైన్లో వేరే వారి పేరు ఉందని, విచారణ చేపట్టి న్యాయం చేయాలని లక్ష్మి అర్జీ సమర్పించింది.
- కోసిగికి చెందిన బహుమతి ఇస్మాయిల్.. సర్వే నంబర్ 315/2లో 4.48 ఎకరాల భూమి మా పెద్దల నుంచి సంక్రమించిందని, ఆన్‌లైన్‌లో వేరే వారి పేరు మీద నమోదైందని, విచారణ చేసి తమకు న్యాయం చేయాలని విన్నవించారు.
- నందవరం మండలం టి.సోమలగూడూరు గ్రామానికి చెందిన గొల్ల సుంకన్నకు సర్వే నంబర్ 187/1లో 20 సెంట్ల భూమిని వేరే వారు ఆక్రమించారని, విచారణ చేసి ఆ భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అర్జీ అందజేశాడు.
- ఎమ్మిగనూరు మండలం కడిమెట్ల గ్రామానికి చెందిన మద్రి మరియప్పకు సర్వేనంబర్ 834/ఏలో 5.20 ఎకరాల భూమి వారసత్వంగా వచ్చిందని, వేరే వారు ఆక్రమణకు గురి చేస్తున్నారని, విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు.

ఎందుకింత నిర్లక్ష్యం?

- ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే సాయి


సమస్యలపై డాక్టర్లతో చర్చిస్తున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, పక్కన సబ్‌కలెక్టర్ అభిషేక్‌కుమార్, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్

ఆదోని టౌన్ : ఆదోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో డాక్టర్ల తీరు బాధాకరమని ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఆస్పత్రిలో సబ్‌కలెక్టర్ అభిషేక్‌కుమార్ అధ్వర్యంలో అనుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం, సకాలంలో వైద్యం అందించకపోవడం, వార్డుల్లో బాత్‌రూమ్, లెట్రిన్‌ల సమస్యతో ఇబ్బందులు పడుతున్నట్లు రోజూ పత్రికల్లో వార్తలు వస్తున్నాయని ఇందుకు ఎవరు కారకులని ప్రశ్నించారు. ప్రభుత్వానికి, ప్రజలకు ఎవరు సమాధానం చెబుతారని నిలదీశారు. వైద్యుల పనితీరు మార్చుకొని మానవతా దృక్పథంతో సేవలు అందించి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని కోరారు. పది రోజుల్లోగా బాత్‌రూమ్, లెట్రిన్‌ల మరమ్మతులు పూర్తి చేయాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆస్పత్రి నుంచి ఇకమీదట ఎలాంటి ఫిర్యాదు వచ్చినా సహించేది లేదని స్పష్టం చేశారు. వార్డుల్లో ఫ్యాన్‌లు, లైట్లు పనిచేసేలా చూడాలన్నారు. రాత్రిపూట విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని, జనరేటర్ ఉన్నా వినియోగించడంలేదని, ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్నామని ఎవరైనా ఫిర్యాదు చేసినా, తమ దృష్టికి తీసుకొచ్చినా అందుకు బాధ్యులవుతారని చెప్పారు. డాక్టర్లు ఆదినగేష్, నవీన్, పద్మకుమార్, అభివృద్ధి కమిటీ సభ్యులు గోపాల్‌రెడ్డి, మునీర్‌అహ్మద్, శోభాలత, చంద్రకాంత్‌రెడ్డి, నరసింహమూర్తి పాల్గొన్నారు.

మహర్షి విగ్రహ ఏర్పాటుకు సహకరించండి..

ఆదికవి వాల్మీకి మహర్షి విగ్రహం ఏర్పాటుకు సహకారం అందించాలని ఆదోని వాల్మీకి సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. నాయకులు దస్తగిరినాయుడు, దేవా, సింహం నాగేంద్ర, జైపాల్, తిమ్మారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంత, రాంభీంనాయుడు మరి కొంత మంది ఎమ్మెల్యే నివాసంలో కలిశారు. పట్టణంలో ప్రధాన రోడ్లు, కూడళ్లలో అనుకూలమైన ప్రాంతాన్ని విగ్రహం ఏర్పాటుకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలిస్తామని ఆయన హామీనిచ్చారు.

ఎంపీడీవోగా మణిమంజరి



మంత్రాలయం: ఇటీవల జరిగిన ఎంపీడీఓల బదిలీల్లో భా గంగా పదోన్నతి పొందిన ఎం.మణిమంజరిని మంత్రాలయం ఎంపీడీఓగా నియమి స్తూ జిల్లా పరిషత్ సీఈఓ నాసరరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. సోమవారం స్థానిక కార్యాలయంలో ఎం.మణిమంజరి ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ప్రభావతి నుంచి బాధ్యతలు స్వీకరించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ఆదోని అర్బన్ : మండలంలోని మదిరె గ్రామ సమీపంలో బైకు అదుపు తప్పి సోమవారం ఇద్దరు గాయాలపాలయ్యారు. ఉప్పరహాల్ గ్రామానికి చెందిన హనుమేష్, మహాదేవ బైకుపై పని నిమిత్తం వస్తుండగా మదిరె గ్రామ సమీపంలో అదుపు తప్పి కింద పడి తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే ఆదోని ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు బాధితులు తెలిపారు.

వైఎస్సార్ బీమాకు దరఖాస్తు చేసుకోండి

కౌతాళం: రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత వైఎస్సార్ బీమాకు అర్హులందరూ తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి తెలిపారు.సోమవారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఈ ఉచిత బీమా పథకం ఈనెల 7వ తేదీ వరకు గడువుందని, రెండు రోజుల్లోపు పేర్లను నమోదు చేసుకోవాలని నియోజకవర్గ ప్రజలను కోరారు. సమీపంలో ఉండే సచివాలయాల్లో తమ కుటుంబంలోని పెద్దల పేర్లను నమోదు చేసుకోవాలని చెప్పారు. వలంటీర్లు తమ క్లస్టర్‌లోని అర్హులను నమోదు చేయించాలని సూచించారు. కుటుంబ పెద్ద మృతి చెందితే ప్రమాద బీమా వర్తిస్తుందని చెప్పారు. అలాగే శాశ్వత అంగవైకల్యం సంభవించినా బీమా అందుతుందన్నారు. సర్పంచులు, ఎంపీటీసీలు,కన్వీనర్లు,గృహసారథులు,వలంటీర్లు, ప్రజలు స్వచ్ఛందగా బీమా నమోదు పక్రియలో పాల్గొనాలని కోరారు.

రాయితీ విత్తనాలు ఇవ్వాలి

పెద్దకడబూరు: ఖరీఫ్ సీజన్‌లో రైతులకు 90 శాతం రాయితీతో విత్తనాలు అందజేయాలని సీపీఐ డివిజన్ కార్యదర్శి భాస్కర్‌యాదవ్ డిమాండ్ చేశారు. జిల్లా కమిటీ పిలుపు మేరకు రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా చేపట్టారు. ఆయన మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌ను పెంచి వడ్డీలేని పంట రుణాలను ఇవ్వాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందజేయాలని, ఎరువుల దుకాణాల్లో స్టాక్ బోర్డులతో పాటు ధరలను నియంత్రించాలని కోరారు. అనంతరం వ్యవసాయాధికారి ఎం.వరప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. నాయకులు వీరేష్, ముబ్బు అంజనేయ, హనుమన్న, ఈరన్న, రమేష్, హనుమంతు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఏరువాక సంబరాలు

మంత్రాలయం: మండలంలోని రచ్చమర్రి, మాలపల్లి గ్రామాల్లో ఆదివారం ఏరువాక సంబరాలు ముగియగా సోమవారం లాంగ్‌జంప్, పరుగు పందెం, గుండు ఎత్తుడు పోటీల్లో గెలుపొందిన విజేతలను ఆయా గ్రామాల నాయకులు అభినందించారు. రచ్చమర్రిలో పరుగు పందెం పోటీల్లో కోసిగి నాగేష్, లాంగ్‌జంప్ పోటీల్లో మజ్జిగ బంగారయ్య, మాలపల్లి గ్రామంలో గుండుఎత్తు పోటీల్లో వెంకట్రాముడు, లాంగ్ జంప్ వడ్డెరాజు, పరుగుపందెం వీరేష్ విజేతలుగా నిలిచారు.

కోసిగి: మండలంలో ఏరువాక సంబరాలు కొనసాగతున్నాయి. సోమవారం స్థానిక శ్రీ తిమ్మప్ప స్వామి ఆలయానికి భక్తులు తరలివచ్చి పూజలు చేశారు. ఉదయం ఆర్లబండ క్రాస్ రోడ్డు నుంచి కోసిగి రైల్వే గేటు వరకు 10 కి.మీ. పరుగు పందెం, సాయంకాలం బాపులదొడ్డి నుంచి కోసిగి వరకు 7 కి.మీ. పరుగు పందెం నిర్వహించారు. ఎస్ రాజా రెడ్డి పోలీస్ బందోబస్తు నిర్వహించారు.


పరుగు పందెంలో గెలుపొందిన వారిని అభినందించిన దృశ్యం

మొక్కలు జీవకోటికి ప్రాణాధారం

ఆదోని సెంట్రల్/ ఆదోని అర్బన్ : మొక్కలు జీవకోటికి ప్రాణాదారమని ఆర్డీఫ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి భాస్కర్ తెలిపారు. సోమవారం ఇస్వి గ్రామంలో రిలయన్స్ ఫౌండేషన్, ఆర్డిక స్వచ్ఛంద సంస్థల అధ్వర్యంలో బసవేశ్వర ఆలయ ప్రాంగణంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా చెట్లు నాటే కార్యక్రమం చేపట్టారు. అలాగే..మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించుకుందామని అధ్యాపకులు డాక్టర్ కె. హనుమంతప్ప విద్యార్థులకు సూచించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని అర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అవరణలోని బొటానికల్ గార్డెన్‌లో విద్యార్థులతో కలసి సోమవారం మొక్కలు నాటారు. విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న మహిళలు

బదిలీ కానిస్టేబుళ్లకు సన్మానం

ఆదోని అర్బన్ : పట్టణంలోని టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న ఇద్దరు కానిస్టేబుళ్లు బదిలీ అవుతున్న సందర్భంగా సీఐ శ్రీనివాసనాయక్, ఎస్ఐ చంద్రతో పాటు పోలీస్ సిబ్బంది వారిని సోమవారం ఘనంగా సన్మానించారు. టూటౌన్ పోలీస్‌స్టేషన్ నుంచి హనుమంతు తుగ్గలికి, విశ్వనాథ్ ఉలిందకొండకు బదిలీ అయ్యారు. సీఐ మాట్లాడుతూ బదిలీ అనేది ప్రతి ఉద్యోగికి సర్వసాధారణమన్నారు. ప్రజలకు రక్షణ కల్పిస్తూ మంచి పేరు, ప్రఖ్యాతలు సంపాదించి ప్రజల మన్ననలు పొందినప్పుడే గుర్తింపు లభిస్తుందన్నారు.


కానిస్టేబుళ్లను సన్మానిస్తున్న సీఐ, ఎస్ఐ, సిబ్బంది

అతిసార నివారణకు కృషి


పోస్టర్‌ను విడుదల చేస్తున్న అధికారులు

ఆదోని రూరల్: అతిసార వ్యాధి నివారణకు సమష్టిగా కృషి చేయాలని సబ్‌కలెక్టర్ అభిషేక్‌కుమార్ సూచించారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ సత్యవతి ఆధ్వర్యంలో సబ్‌కలెక్టర్ సమావేశ మందిరంలో సోమవారం ఇంటెన్సిఫైడ్ డయేరియా కంట్రోల్ ఫోర్ట్‌నైట్ (ఐడీసీఎఫ్) పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ అతిసార నివారణకు అవగాహన కార్యకలాపాలు చేపట్టాలని చెప్పారు.

రేషన్ బియ్యం స్వాధీనం

ఆదోని రూరల్ : మండలంలోని సాదాపురం గ్రామశివారులోనున్న గుత్తిశాల చర్చి వెనక బహిరంగ ప్రదేశంలో ఆదోని టౌన్‌కు చెందిన గొల్ల రాజశేఖర్ నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని పోలీసులు, రెవెన్యూ సిబ్బంది సోమవారం స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 128 సంచుల్లో 63.50 క్వింటాళ్ల బియ్యం లభించాయి. రాజశేఖర్‌కు సహకరించిన మాన్వి గ్రామానికి చెందిన వినోద్ కుమార్‌పై డిప్యూటీ తహసీల్దార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

నేటి నుంచి ప్రవచనాలు

పత్తికొండ రూరల్: టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో పుచ్చకాయలమాడ గ్రామంలో మంగళ, బుధ, గురువారం ధార్మిక ప్రవచనాలు కొనసాగుతాయని టీటీడీ జిల్లా కార్యక్రమ నిర్వాహకులు మల్లు వెంకటరెడ్డి సోమవారం తెలిపారు.